మనసా వాచా కర్మణా ప్రేమించిన అతనికి శతాబ్దాల నిశ్శబ్దమే ఎందుకు మిగిలింది?

# గాజుబొమ్మ

వెనిన్ ధనిశెట్టి

కథ

ఎందుకో ఈ మానవ సంబంధాలలో స్వచ్ఛత, ప్రేమా లేవనిపిస్తున్నాయి నాకు. ఒక్కో మానసిక దశలో మనిషి ఒక్కో నిర్ణయం తీసుకుంటాడేమో? ప్రేమగురించి, దాని విఫలత్వం గురించి మనిషికి సరైన జ్ఞానం లేకపోవడం మంచిదికాదేమో? వుండడంకూడా మంచిది కాదు, ఒక్కొక్కప్పుడు...

ఇన్నేళ్ల నా అనుభవంలో నేను అనుభవించలేకపోయిన ప్రేమ నన్ను పై వాక్యాలు వ్రాసేందుకు ప్రోత్సహించిందేమో? అన్పిస్తుంది. నిర్ణయించుకోవడమే జీవితం అనుకుంటే కొన్ని నిర్ణయాలు తీసుకోవాలంటే ధైర్యముండాలి. ముఖ్యంగా ప్రేమ విషయంలో ఇప్పటికీ... ఈ క్షణం వరకూ...


ఫలించని నా ప్రేమ తాలూకు దుఃఖం నన్ను వెంటాడుతుందేమోననిపిస్తుంది. ఇప్పటికీ... నేను ప్రేమకోసం తపిస్తున్నాను. నిరీక్షిస్తున్నాను. దురాశేమో?

నా వ్యక్తిత్వాన్ని గురించి నాకు ఎంతవరకు అవగాహన వుంది? అన్న ప్రశ్న ఇప్పటికీ వేసుకుంటున్నాను నేను. ఎందుకో? మానవుడి ప్రేమకు, అస్తిత్వానికీ విలువ లేనే లేదనిపిస్తుంది. పుట్టుకకు అర్థం లేదు. ప్రేమకు అసలర్థం లేదేమో?

వరుణ... అందమైన గాజుబొమ్మ.

తనే నాకు తారసపడకుండా వుంటే, నా జీవితం, ఆలోచనావిధానం మరోలా వుండేదేమో? నా జీవితాన్ని శాశ్వతంగా ఎడోలిసెన్స్ దశలోనే శాశ్వతంగా వుంచేసి తన సుఖం తను వెతుక్కుంది.

తనకోసం సంవత్సరాలు నిరీక్షించాను.



ఇప్పటికీ ఎదురుచూస్తూనే వున్నాను! నా జీవితంలో వెన్నెల్లా వచ్చింది, వేసవిలాంటి వేదనను మిగిల్చింది.

తను... తన ప్రేమ తాలూకు జ్ఞాపకాల బాధ నా మస్తిష్కంలో అణువణువునా నిండి వున్నాయి. అందులోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నాను. ఎందుకో? ఇన్నాళ్లకు, వాటికి అక్షరరూపం ఇచ్చి హృదయభారాన్ని

దింపుకోవాలనిపిస్తుంది. నేను జీవితంలోనుం చి ఎస్కేప్ కాలేను... ఎప్పటికీ...

వరుణ... అందమైన గాజుబొమ్మ.

తనతో మనసువిప్పి మాట్లాడేందుకు ఆరు సంవత్సరాలు నిరీక్షించాను నేను... మొట్టమొదటిసారిగా నేను కాలేజ్ చదివే రోజుల్లో కెమిస్ట్రీ లాబ్‌లో చూశాను వరుణ ను నేను. సరిగ్గా అప్పట్నుంచే ప్రారంభం అయింది తనమీద నా ప్రేమ — కాదు — ప్రేమ అనబడే కెమికల్ రియాక్షన్.

ఎప్పటికప్పుడు తనతో మాట్లాడాలన్పిం చినా పెదవులు ఎండిపోయేవి. ఏదో తెలియ ని భయం నన్ను వెంటాడేది... ఇన్ఫీరియారి టీ కాంప్లెక్స్... తన ప్రతి కదలికలో, ప్రతి చూపులో, నవ్వులో వందలకొద్దీ అర్థాలు వెతుక్కునేవాడిని... పిచ్చిగా తను వేరెవ్వరి తోనైనా మాట్లాడితే భరించలేని అపరిపక్వ మానసికస్థితిలోవున్న సామాన్య ప్రేమికుణ్ణి.

తను నాకే చెందాలన్న స్వార్థం...

ఉన్నతమైన ప్రేమ గురించి ఆలోచించే స్థితిలో లేను నేను. అయినా ఉన్నతమైన ప్రేమ మానవుడికి అవసరం లేదేమో?

చివరకు ఓ ఉత్తరం వ్రాసి ఇచ్చాను వరుణకు, ధైర్యంచేసి, వణికే చేతులతో. నా జీవితంలో నేను చేసిన తప్పు ఇదేనేమో? అటు తరువాత తను మామూలుగానే వుంది. ఎటువంటి సమాధానం లేదు.

రోజూ క్లాస్‌లో ఒకర్నొకరు చూసుకుం టూనే వున్నాం. పరిచయం వున్న అపరిచి తుల్లా వరుణతో నా జీవితాన్ని గురించి అందమైన కలలు కంటుండేవాడిని. అస్పష్ట మైన ఊహలు, అందుకోలేని ఆశలు, ఒకవైపు జీవితంపై పెరుగుతున్న నిర్లిప్తత, ఆనాటి నా మానసిక అనుభూతిని ఎలా వర్ణించేది? నా అంతర్ముఖ చిత్రంలో వినూత్నచిత్రాలు చిత్రింపబడుతున్నై కానీ..

తనేమో... మౌనంగా, నిర్వేదంగా... తన చూపులకు భాష్యాలు వెతికేటంతటి గొప్పవాడ్ని కాను నేను.

తనకూ నాకూ మధ్య నిశ్శబ్దం అంతంలే ని సంగీతంలా ప్రవహిస్తూనే వుంది. ఒక్కొ క్కప్పుడు ఏ ప్రత్యేకతా లేని ఓ మామూలు , సామాన్య అమ్మాయికోసం ఎందుకీ అర్థంలేని తాపత్రయం అన్పిస్తుంది. దీనికి సమాధానం బహుశా కామమేమో? అన్పిస్తు ంది.

కామానికి అతీతంగా ప్రేమ నిలబడుతు ందా? నిలబడుతుందని అనుకుంటే మనసు లో ఫ్రాయిడ్ ఇంజెక్ట్ చేసిన సైకాలజీ ఒప్పుకోవడంలేదు.

అన్నీ సందేహాలే. ఒకానొక తాత్విక దృక్పథంలో నన్ను నేను ఇముడ్చుకోలేకపోతు న్నాను. నాలోని అజ్ఞానపు ఆలోచన నన్ను నిరంతరం ప్రశ్నిస్తుంది. నేను ఏమీ కాలేకపో తున్నాను. నేను ఏం కావాలనుకుంటున్నానో నాకే తెలియడంలేదు. కానీ ప్రేమించబడాలి . ప్రేమింపబడడంద్వారా గుర్తింపబడాలి.

నలుగురిలో గుర్తింపు, రికగ్నిషన్, ప్రే మద్వారా కావాలి నాకు. ప్రేమకు నేను అనర్హుడినేమో. నిజంగా ప్రేమగొప్పదైతే...

మన మనస్సుల్లోని అభద్రతా భావానికి మనం ప్రేమ అని పేరుపెట్టుకొంటున్నా మేమో?

సెక్సిస్ట్ కూడా ప్రేమకు అర్హుడే...

ఓవైపు ఇంత అంతర్మథనం జరుగుతు

న్నా, మరోవైపు నేను యాంత్రికంగా తన ఇష్టాయిష్టాలు, అభిరుచులు, కొంతవరకూ తన ఆలోచనా విధానం అన్నీ గ్రహించేను, తన స్నేహితులద్వారా రోజులు గడుస్తూనే వున్నాయి.

ఒకరికొకరు ఎదురుపడుతూనే వున్నాం పరస్పరం కళ్లతోనే పలకరించుకుంటువున్నా అంతలోనే తప్పుచేసిన దోషుల్లా తలలు వంచుకుని వెళ్లాల్సిన రోజు వచ్చింది.

ఆఖరిరోజు

కాలేజ్ లైబ్రరీ పక్కగా నడిచి వెళ్తున్నాను. దూరంగా లేడీస్ వెయిటింగ్ హాల్లో నుంచొని గాల్లో చేతులు ఊపుతూ నాకేసి చూస్తూ నవ్వుతోంది ఓ అమ్మాయి.

నేను ఊహించని అద్భుతం... తను ఎవరోకాదు.

వరుణ... అందమైన గాజుబొమ్మ.

భూత భవిష్యత్ వర్తమాన కాలాలకు అతీతంగా నిలబడిపోయాను. ఆ సమయంలో నేను... ఒంటరిగా...

మరుక్షణంలో వెళ్లాలా? వద్దా? ఈ రెండు ప్రశ్నలు నన్ను కల్లోలానికి గురిచేస్తున్నాయని నాకు స్పష్టంగా తెలుస్తుంది.

నాలో కోరికకూ, నిరాశకూ యుద్ధం జరుగుతోంది.

కోరికే జయించింది.

అదురుతున్న గుండెలతో లేడీస్ వెయిటింగ్ హాల్‌వైపు అడుగులేశాను.

అక్కడ... తను లేదు.

బార్లా తెరిచిన తలుపులు నా నిస్సహాయతను, అస్తిత్వాన్ని వెక్కిరించాయి. ఉబికివస్తున్న దుఃఖాన్ని మనసులోనే అణచివేశాను. అంతకంటే ఏం చేయగలను? పిరికి ప్రేమికుణ్ణి.

తరువాత నేను అక్కడికి 200 కిలోమీటర్ల దూరంలో డిగ్రీలో చేరాను. ఒంటరితనంలోనే ప్రేమ పరిపూర్ణత్వాన్ని సంతరించుకుంటుందనే అభిప్రాయం తప్పని తెలుసుకునేదానికి చాలాకాలం పట్టింది నాకు. పరిపూర్ణత్వం స్థానంలో ఆక్రోశం పెరగనార

## ఊహల్లో వ్యక్తి



*చూస్తోంటే నగ్మా, చింపూకపూర్‌ల స్నేహానికి తెరపడినట్లే వుంది! ఈ మధ్యన నగ్మా పెళ్లి విషయం గురించి మాట్లాడుతూ — చింపూ కపూర్ నా ఊహల్లో వ్యక్తికాదు — నాకు పొడుగ్గా, నల్లగా అందంగా వుండే వ్యక్తి భర్తగా రావాలి — అంటోంది! 'పెళ్లి' చాలా పవిత్రమైన పదం — అనవసరంగా ఈ విషయంలో ఏమేమో ఊహించుకోవద్దనికూడా పత్రికలకు చెప్తోంది నగ్మా! సార్ — అదండీ సంగతి!*

— జూపిటర్

ంభించింది నాలో, నా ఆలోచనలను ఉత్తరా ల రూపంలో తనకు వ్రాసి రిలీఫ్ పొందే వాడిని. ఒకటికాదు సుమారు ఓ యాభైకి పైగానే వ్రాశాను.

కానీ సమాధానం శూన్యం...

నేను తనమంచి ప్రతిస్పందనను ఊహిం చలేదు. నాకు తెలుసు. తను ఆ వయస్సులో ఉత్తరాలు అందుకోవడం అనే విషయాన్ని తోటివారిముందు ప్రెస్టేజియస్‌గా ఫీలవు తుందని.

ఫ్రయాలిటీ దై నేమ్ ఈజ్ ఉమెన్స్ మైండ్.

ప్రేయసులందరూ ఇంతే... బాధ్యతలు స్వీకరించడానికి ఇష్టపడరు. ఇదంతా ఆరేళ్ల క్రితం సంగతి...

ఈ క్షణం వరకూ తనమీద నెమకటి గాఢ ప్రేమ కొంచెంకూడా తగ్గలేదు. అది అంతకంతకూ రెట్టింపవుతూనే వుంది.

ఎన్నిరోజులిలా? దీనికి అంతంలేదా? మళ్లీ ప్రశ్నాలోచనలు.

ఎందుకో ఇన్నేళ్ల తర్వాత తనతో ముఖా ముఖి మాట్లాడి తన అభిప్రాయాన్ని కనుక్కోవాలని ఆలోచిస్తున్నాను.... నిరంత ర ఆలోచన... నాపైన తనకు ఏమూలో కొద్దిగానైనా ప్రేమ వుండకపోదు... నన్ను నేను సమర్ధించుకుంటున్నాను. ఒకవైపు భయంగానే వుంది. తను కాదంటుందేమో నని. మాట్లాడదామా? ఒద్దా? వెళ్లి ఏం మాట్లాడేదీ? నా ఉత్తరాలు తను చదూతుం దా? మనిషి ఆలోచించడం నేర్చుకుని ప్రేమించడం మొదలు పెట్టాడేమో? అన్నీ ప్రశ్నలే. స్వార్థంలేని ప్రేమ ప్రపంచంలో సాధ్యమవుతుందా?

వరుణ...

అందమైన గాజుబొమ్మ... వరుణ నాకు దక్కుతుందా?

ఒకవేళ తను నా ప్రేమనుతిరస్కరిస్తే?

తను నాగురించి ఏవిధంగా ఆలోచిస్తుం ది? అన్నీ అర్థంకాని అయోమయపు ప్రశ్న లు. నా అస్తిత్వపు ఉనికిని నిర్ణయించే ప్రశ్నలు.

చివరకు తనను కలవాలనే నిర్ణయించుకు న్నాను. గరళమైనా, అమృతమైనా త్రాగేం దుకు సిద్ధంగా వున్నాను నేను.

○ ● ○

తెల్లవారుజామునే బయల్దేరిన నాకు తను చదువుతున్న కాలేజ్ ఏరియాకు చేరుకునేస రికి మధ్యాహ్నం రెండు గంటలైంది. వరుణ లాబ్‌లో ప్రాక్టికల్ క్లాస్‌లో వుందని తెల్పింది . అదురుతున్న గుండెలతో చంచలమైన మనస్సుతో నిరీక్షణ ప్రారంభించాను. కొన్ని సంవత్సరాల తర్వాత వరుణను కలవబోతు న్నానన్న ఫీలింగ్ ఎంతో వుంది.

ఇన్ని సంవత్సరాలపాటు తనతో ఊహిం చుకున్న నా భావిజీవితపు ఊహలు నన్ను ప్రస్తుతం టెన్షన్ రూపంలో అస్థిరత్వానికి గురిచేస్తున్నాయి.

ప్రతి సెకనూ ఓగంటలా తోస్తుంది...

బెల్ మోగింది. నా పాలిట మృత్యుగం టలా...

తనులాబ్‌లోనుండి వస్తుంది... ఇన్నేళ్ల లో ఎంత మార్పు. ఓ అరిందాలా పరిపూర్ణ స్త్రీలా... తన నడకను వర్ణించలేని ఒకానొక మెటీరియలిస్ట్ ప్రేమికుణ్ణి నేను...

ఒక్కసారిగా అక్కడినుండి పరుగెత్తి పారిపోదామనే పిచ్చి ఊహ నన్ను నిలువెల్లా

చుట్టుముట్టింది... కానీ ఎందుకో ఆ పని చేయలేకపోతున్నాను... అశక్తతా... తన ఛరిష్మావా?... నా ఆత్మన్యూనతా?...

తను వస్తుంది. వస్తూంది.. రాయంచలా నడుస్తూ... నా సమీపానికి వచ్చేసింది.

నా గుండె చప్పుడు తప్ప మరేమీ వినబడ్డంలేదు నాకు.

పెదవులు తడిచేసుకుంటూ గొంతు పెగుల్చుకున్నాను.

వరుణా నీతో కొంచెం...

ఆగి తలవంచుకుంది...

మెలోడియస్ గీతానికి లయబద్ధమైన సంగీతంలా తనను అనుసరించాను. ఇద్దరిమధ్యా నిశ్శబ్దం... శతాబ్దాల నిశ్శబ్దం... కలలాంటి నిజం దేవుడు గుర్తొచ్చాడు. భగవాన్ ఈ నిజాన్ని శాశ్వతం చెయ్యి. మధ్యలో తన స్నేహితులెవరో పలుకరించారు. ముక్తసరిగా సమాధానమిచ్చింది. తిరిగి నడుస్తున్నాం...

వరుణా, క్యాంటీన్‌లో 'టీ' ఉంటాయా? నాకే కొత్తగా వుంది నా ప్రశ్న.

ఊ!... సమాధానమిచ్చింది.

ఎవరో నా మెదుల్లా ఆబ్లంగేటాను మృధువుగా తడిమిన అనుభూతి. క్యాంటీన్‌లో కూర్చున్నాం ఇద్దరం... తనకూ నాకూ మధ్య ముప్పై సెంటీమీటర్ల దూరం. అంతటి టెన్షన్‌లోనూ నా మెదడు చురుగ్గా వుంది.

మళ్ళీ మౌనం... ప్రేమ అనే నాటకానికి నేపథ్యసంగీతంలా మళ్ళీ మౌనవీణాగానం.

కాసేపటికి నాలో ఏదో కొత్త ఉత్సాహం వచ్చినట్లయింది. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోవడం నాకలవాటే ముఖ్యంగా వరుణ విషయంలో...

వరుణా నీకు కాఫీనా? టీనా?

మళ్ళీ ప్రశ్నలు.

నాకేమీ వద్దు తల వంచుకుని ఒద్దికగా సమాధానమిచ్చింది.

నేను అదేమీ పట్టించుకోకుండా ఇద్దరికే ఆర్డరిచ్చి మాట్లాడడం ప్రారంభించాను



ఫ్రీజ్ అయిన మౌనాన్ని బ్రేక్ చేస్తూ.

వరుణా ఇన్ని సంవత్సరాలనుంచీ ఉత్తరాలు వ్రాస్తున్నా కనీసం నువ్వు ఒక్కసారికూడా రిప్లై ఇవ్వలేదు. నాకెంత బాధగా వుందో తెల్సా?... నా గొంతు నాకే విచిత్రంగా వుంది.

మౌనం...

మళ్లీ అదే ప్రశ్న వేసేను.

ఎందుకూ? నువ్వొక్కడివే బాధపడడం?

ఎందుకో తన సమాధానంలాంటి ప్రశ్న నాకు రుచించలేదు.

నేను వ్రాసిన ఉత్తరాలన్నీ అందాయా?

అందాయి!

చదివేవా?

ఉహు! ముక్తసరిగా సమాధానం.

మరి ఏం చేశావు చించి పారవేశావా?

లేదు!

చూడు వరుణా ఒక్కో ఉత్తరం వ్రాయడానికి నేను మానసికంగా ఎంత వేదన అనుభవించావో నీకెలా అర్థమవుతుంది.

మౌనం...

నేరుగా సంభాషణ ప్రారంభించాను. వరుణా నువ్వంటే నాకు ఎందుకో ఇష్టం అది ప్రేమో? మంరొహాటో? తెల్సుకునేస్థితిలో లేను నేను. ఎందుకో ఈ జీవితాన్ని నీ సమక్షంలో గడపాలని విపరీతమైన కోర్కె నాకు... నా జీవితంలో నువ్వు దూరం అవడాన్ని నేను సహించలేను... నేను గమనిస్తూనే వున్నాను. తన ముఖం సిగ్గుతో ఎర్రబడడాన్ని. ప్లీజ్ వరుణా రెండు సంవత్సరాలు ఓపిక పట్టు... నాకోసం ఈ లోగా మీ ఇంట్లో నీకేమైనా సంబంధాలు తెస్తే ఎలాగోలాగు నెట్టుకురా... ఈ రెండేళ్లలోను నేను ఏదో ఒకటి చూసుకుంటాను...

ఏదో ఒకటి అంటే?

ఉద్యోగం! సమాధానమిచ్చేను.

ఏ ఉద్యోగం? తెలివిగా ప్రశ్నించింది.

ఈసారి మౌనం వహించడం నా వంతయ్యింది. ఈ ప్రశ్న నన్ను చాలా చాలా ప్రభావితం చేసింది. ఈ ప్రశ్న నా జీవితంలో నూతనపరిణామాలకు నాంది పలుకుతుందని ఆరోజు నేను ఊహించలేదు

సివిల్స్‌కు ప్రిపేరవుతున్నాను లేకపోతే ఏదో ఒక వ్యాపారం...

నవ్వింది.

నువ్వు వ్రాసిన ఆఖరి ఉత్తరం మా నాన్నకు దొరికింది తెల్సా? ఆయన నాతో అస్సలు మాట్లాడడంలేదు. నాకెంతో బాధగా వుంది.

పోనీ మీ నాన్నతో నన్ను మాట్లాడమంటావా?

అమ్మో! వద్దు...

కాఫీ తాగిన తర్వాత తనే అంది. నువ్వు బిజినెస్ చెయ్యకు చదూకో... వరుణా ఎగ్జామ్స్ ఎలా రాసేవూ? కమాండింగ్‌గా అడుగుతున్నాను ప్రశ్నలు నేను. తనమీద నాకు హక్కున్నట్లు.

బాగా వ్రాయలేదు. ఫెయిల్ అవుతానని భయంగా వుంది. ఫర్లేదు. ప్రాణాలేంపోవు కదా? చూడు వరుణా నువ్వు చదూకోవడం నాకిష్టంలేదు. నేనిలా మాట్లాడుతూ వుండగానే, తన బుక్స్‌లోనుండి ఓ కవర్ అందించి చెప్పింది, చూడమని.

ఓపెన్ చేశాను, తన ఫోటో.

బావుందా?

ఓ చాలా... చెప్పేను నేను.

సిగ్గుతో తలదించుకుంది. నేను... అబద్ధాలు అందంగా చెప్పగలనని మొదటిసారిగా అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను.

నేను ఫోటోజెనిక్‌గా వుంటానా?

ఒక్క క్షణం నాకేం అర్థం కాలేదు... ఈ ప్రశ్న తన నోటినుండి వస్తుందని నేను అనుకోలేదు...

ఖచ్చితంగా వరుణా... ఎక్కువ పొగిడితే అబద్ధాలని అనుకుంటావు.

తనలో నాకు ఓ మామూలు సామాన్య అమ్మాయి కనిపిస్తుంది ప్రస్తుతం.

ఈ ఫోటో నేను వుంచనుకుంటాను.

వద్దు...

నువ్వేమన్నా అనుకో... ఇది నాకు కావాల్సిందే.

దాని నెగటివ్ నా దగ్గరలేదు. ఫర్లేదు తీసుకోండి... చెప్పింది.

రెండు గంటలు రెండు సెకన్లలా గడిచాయి. తన చేతిని నా చేతుల్లోకి తీసుకుని స్పృశించాలన్న కోర్కెను బలవంతంగా అణచుకున్నాను. ఉత్తరం వ్రాస్తావుకదూ?

తప్పకుండా సమాధానమిచ్చింది. అడ్రస్ తీసుకుంది.

వరుణా, ఇంతకీ నువ నిశ్చయానికి నువ్వు ముగింపేమిటో చెప్పలేదు.

మీ పెద్దవాళ్లతో మాట్లాడించండి... చెప్పింది.

అలాగే. వాళ్లొప్పుకోకపోతే జనరల్ ప్రొసీజర్ వుందిగా... చెప్పాను... ఈ మాటకు అర్థం తెలీనంతటి అమాయకురాలేం కాదు తను. తన ఎగ్జామ్స్ నెంబరిచ్చింది. సరిగ్గా నాలుగున్నరకు విడిపోయాం ఇద్దరం... భరించలేనంత తృప్తిగా వుంది నాకు. చూస్తున్న ప్రతి వస్తువూ మునుపటికంటే కొత్తగా కనిపిస్తుంది.

ఆ రాత్రి నిద్రలేదు నాకు...

ఎందుకో తను మాట్లాడినంతసేపు నిర్లిప్తంగా వుంది. నా కోర్కెను ఆమోదిస్తు

## పుస్తకం

"పక్కమీద పడుకుని కూడా క్లాస్ పుస్తకం చదువుతున్నావు! నీకు చదువంటే అంత ఇష్టమా రామూ!" అడిగింది వాళ్ల మేనత్త.

"లేదత్తయ్యా! క్లాస్ పుస్తకం చదువుతుంటే నిద్ర తొందరగా వచ్చేస్తుంది. అందుకని..." అసలు విషయం చెప్పాడు.

—ఎం.ఆర్.శకుంతల (సికిందరాబాద్)



వ్నట్లుగా అనిపించలేదు, తిరస్కరిస్తున్నట్టూ అనిపించలేదు. తన విషయాలగురించే ఎంతో ఇటలెక్చువల్ గా మాట్లాడింది. అనుక్షణం తన వ్యక్తిత్వం ప్రత్యేకమైనదిగానే భావిస్తుందని తన మాటలలో తెలుస్తుంది నాకు. నేను ఆ తర్వాత మళ్లీ తన ఉత్తరంకోసం ఎదురుచూడడం మొదలుపెట్టాను.

ఎదురు చూస్తున్నాను... చూస్తున్నాను... ఇప్పటికీ ఎదురుచూస్తూనే వున్నాను.

"ఇప్పుడు నావయస్సు అరవై ఏళ్లు"

ఇంకా ఎదురుచూస్తున్నాను, ఇక రాదని తెలుసు. అచేతన వస్తువులా నేను ప్రేమలో... అయినా ఏమూలో గుడ్డి నమ్మకం... తను ఇప్పుడు ఎక్కడ వుందో తెలీదు. కానీ ఎక్కడో సుఖంగానే వుండివుంటుంది. తెలుసుకునేందుకు ప్రయత్నంకూడా చేయలేదు. ఇక చేసేందుకు అవసరం, సమయం కూడా లేదు. ఆనాటి మా ఇద్దరి సంభాషణ తలచుకున్నప్పుడల్లా నాలో ఏదో తెలియని ఉద్వేగం కలుగుతుంది. తనపైన నాకు ఎన్నో భ్రమలున్నాయి. ఈ శరీరంతోపాటే అవీ నశించాల్సిందే... ఉత్తరం వస్తుంది... ఇవాళో.. రేపో... తప్పకుండా వస్తుంది... అదిగో పోస్ట్‌మన్ సైకిల్ స్టాండ్ వేసిన చప్పుడు... మెట్లెక్కుతున్నాడు. సందేహం లేదు. తన... తన దగ్గర్నుంచే ఉత్తరం... మనస్సులో అనిశ్చిత పరిస్థితి... ప్చ్... నిరాశ పైనాటా మెట్లెక్కుతున్నాడు...

ఎందుకో ఈ మానవ సంబంధాలలో స్వచ్ఛతా, ప్రేమా లేదనిపిస్తున్నాయి నాకు... ఇప్పటికీ... ఈ క్షణంవరకూ...

ఫలించని ప్రేమ తాలూకు దుఃఖం నన్ను వెంటాడుతుంది.

మానవుడి అస్తిత్వానికి విలువలేదు.

పుట్టుకకు అర్థంలేదు... ప్రేమకు అసలు అర్థంలేదు...

కానీ మృత్యువుకు అర్థం వుంది... రోజు గడిచేకొద్దీ మృత్యువుదగ్గరకొస్తుంది.

వరుణా... ఎక్కడున్నావ్? ప్లీజ్... ఒక్క ఉత్తరం వ్రాయి....

వరుణ

తనకూ నాకూ మధ్య శతాబ్దాల నిశ్శబ్దం...

○ ● ○

